12వ రోజుకు నిరాహార దీక్ష

విశాలాంధ్ర-తాడికొండ: అవినీతి ఆరోపణలతో రాజమండ్రి సెంట్రల్ జైలులో శిక్ష అనుభవి స్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని కోరుతూ స్థానిక అడ్డరోడ్డు సెంటర్లో ఆ పార్టీ నాయకులు చేస్తున్న నిరాహార దీక్ష ఆదివారానికి 12వ రోజుకు చేరింది. వైసిపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఎలాంటి అక్రమాలు జరగకపోయినా చంద్రబాబును అనైతికంగా అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కాయ దశకు పత్తి పంట

విశాలంధ్ర-తాడికొండ : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన పత్తి పంట పిందేకాయ దశకు చేరింది. మండలంలో ఎక్కువగా నల్ల రేగడి భూమి ఉండటంతో రైతులు పత్తి పంటను సాగు చేస్తున్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా గులాబీ తెగుళ్లు సోకటంతో పత్తి విస్తీర్ణం తగ్గి దిగుబడి సైతం తగ్గింది. గత ఏడాది 14104 ఎకరాలలో రైతులు పత్తిని సాగు చేయగా ఈ ఏడాది అదనంగా 4387 ఎకరాలలో పత్తి పంటను సాగు చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటే ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. గతేడాది పంట ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఈ ఏడాది పంట విస్తీర్ణం పెంచారు. పంట ఆశాజనకంగా ఉంది కాయ దశకు పంట చేరింది.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గుంటూరు: ఎన్నికల్లో హామీ ఇచ్చిన సీపీఎస్ రద్దు చేయకుండా బలవంతంగా మోపుతున్న జీపీఎస్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు రేపు సోమవారం నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి ఏపీటీఎఫ్ నాయకులు శ్రేణులుఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్ లు ప్రకటన లో తెలిపారు. సీపీఎస్ ను అధికారంలోకి వచ్చిన వారంలో రద్దు చేస్తామని ఉద్యోగ,ఉపాధ్యాయులు మద్దత్తు ఎన్నికల్లో పొంది అధికారంలోకి వచ్చిన నాలుగున్నర ఏళ్ళు గడిచిన సీపీఎస్ రద్దు చేయకపోయినా ఎవరూ అడగని జీపీఎస్ గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ తీసుకురావడం ఎన్నికల్లో అండగా నిలిచిన ఉద్యోగ,ఉపాధ్యాయులు ను మోసం చేయడమేనని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీపీఎస్ ప్రతిపాదన విరమించుకుని ఓపీఎస్ అమలు పర్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు..

జనసేన నేతల ముందస్తు అరెస్ట్

విశాలాంధ్ర-మంగళగిరి: జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం విధితమే. సదరు నిరసన కార్యక్రమానికి హాజరవుతు న్నారన్న సమాచారం నేపథ్యంలో ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ యువ జన విభాగం నాయకులు చిట్టెం అవినాష్, పార్టీ నగర కోఆర్డినేటర్ మునగపాటి మారుతీ రావులను పోలీసులు ఆదివారం సాయంత్రం ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకున్నారు. ఇరువురు నాయకులకు నోటీసులు అందజేసి విడుదల చేశారు. ప్రజా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం చట్టరీత్యా నేరమని సదరు నోటీసుల్లో పేర్కొన్నారు. సదరు కార్యక్రమా నికి హాజరైతే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని హెచ్చరించారు.

ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీనివాస్, నరేంద్రరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరులోని ఐఎంఏ హాల్‌లో జరి గిన సమావేశంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూ రు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ నూతక్కి శ్రీనివాస్, డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ నూతక్కి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వెలగా మహేష్, కారదర్శిగా డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ బి. సాయి కృష్ణ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని ఐఎంఏ జిల్లా ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యద ర్శులు మాట్లాడుతూ కమిటీ అభివృద్ధికి దోహద పడటమే కాకుండా వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ విభాగాల్లో వస్తున్న సాంకేతిక అభివృద్ధిని పరిచయం చేసేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వారు స్పష్టంచేశారు.

అధికారుల ఉదాసీనతతోనే బాలుడి మృతి

విశాలాంధ్ర - మంగళగిరి : నవులూరు గ్రామంలోని ఎమ్మెస్సెస్ కాలనీలో ఇళ్ల మధ్య వైసీపీ నాయకులు చేపట్టిన అక్రమ మట్టి తవ్వకాలు వల్ల చెరువులో పడి మృతి చెందిన పువ్వాల గిరిధర్ నాయుడు మృతదేహాన్ని టీడీపీ నాయకులు సందర్శించారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఆదివారం బాలుడి మృతదేహాన్ని సందర్శించి తల్లిదండ్రులకు ఓదార్చారు. అనంతరం బాలుడి మృతికి కారణమైన చెరువును, లోతును స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పరిశీలించారు. స్థానికులతో కలిసి పువ్వాల గిరిధర్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి కుటుంబానికి రూ 25 లక్షల ఆర్థిక సహాయం, పక్కా ఇళ్లు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు తోటా పార్థసారథి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, నవులూరి గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, , తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి: వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆదివారం తాడేపల్లి పట్టణ పరిధిలోని నులకపేట శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 1500 మంది అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సాయంత్రం లడ్డూ వేలం పాట, వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం: జంగాల

విశాలాంధ్ర - గుంటూరు కార్పొరేషన్ : రాష్ట్రంలో జగన్ చేస్తున్న అరాచక పాలన కు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరస నగా పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) ఆధ్వర్యంలో మస్తానయ్య దర్గా వద్ద ఆదివారం కాపు సోదర, సోదరిమణులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. రిలేనిరాహార దీక్షా శిబిరాన్ని సందర్శిం చిన సిపిఐ నాయకులూ సంఘీభావాన్నీ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నార న్నారు. దీనిని మన సమర్థవంతంగా తిప్పికొట్టాలన్నారు. వేలాది కోట్ల ప్రజాధనాన్ని దోచేసి, 16నెలలు జైలులో ఉండి, బెయిల్ మీద తిరుగుతున్న వ్యక్తి ఈ రోజు నిజాయితీపరులకు సవాలు విసురుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాక ముందు అనేక హామీలను గుప్పించి, ఇస్తున్న అరకొర పథకాలలో భారీ కోత వేసిన ఈ మోసపు రెడ్డిని ప్రజలు నిలదీస్తారన్న భయంతో చంద్రబాబును అరెస్ట్ చేసి తన నియంత మనస్తత్వాన్ని రాష్ట్రానికి చూపి ప్రజలకు గట్టి హెచ్చరిక పంపాడు. జగన్ రెడ్డి తన అధికారాన్ని కోల్పోటానికి మరో 6మాసాలు మాత్రమే మిగిలి ఉంది. కనుక తను చేయదలుచుకున్న ఘోరాలను చేసి వెళ్లిపోదామనుకుంటు న్నాడన్నారు. జగన్ చేసిన ఘోరాలకు శిక్ష అనుభవించక తప్పదని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నీ స్కాం లను బయటకి తీస్తే నువ్వు జీవితాంతం బయటకి రావని హెచ్చరించారు. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి, అండగా ఉండటాన్ని మేము పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. కోవెల మూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ కాపులకు రిజర్వే షన్లు కల్పించింది చంద్రబాబు. నిరుద్యోగ యువతకు బంగారు బాటలు వేసేందుకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చంద్రబాబు శిక్షణ ఇప్పించారన్నారు. శిక్షణ పొందిన యువత లక్షల్లో జీతాలు గడిస్తున్నారన్నారు. యువగళంకి యువత పోటెత్తుతుంటే అది తట్టుకోలేని జగన్ రెడ్డి వారిని అడ్డుకోవాలని ఈ కుట్రకు పాల్పడ్డార న్నారు. అసెంబ్లీలో వైసిపి ఎమ్మెల్యేలు ఇష్టా రీతిన మాట్లాడుతుంటే జగన్ రెడ్డి నవ్వటానికి సిగ్గుండాలన్నారు. బెయిల్ మీద ఉండి ఒక్క రోజు కూడా కోర్ట్ కు హాజరు కానీ నువ్వు వ్యవస్థలను ఎలా మేనేజ్ చేస్తున్నావో ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఈ 5ఏళ్ళలో నువ్వు చేసిన అవినీతికి జీవితాంతం జైల్లో ఉండాల్సి వస్తుందని హెచ్చరించారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కనకాచారి, గంటా పెద్దబ్బాయి, చింతకా యల రామారావు, కన్నసాని బాజీ, మేళం సైదయ్య, తన్నీరు కృష్ణ, పోతురాజు సమత, ఉగ్గిరాల సీతారా మయ్య, వల్లమ్ శెట్టి వీరయ్య , సింగంశెట్టి వీరయ్య, గంటా మౌలిక, గంధం బాబ్జి, బొబ్బిలి రామారావు, చింతకాయల వెంకట సాయి, ఉగ్గిరాల మార్కండేయులు, దాసరి రాజా మాష్టరు సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమం తరావు, సిపిఐ నగర సమితి సభ్యులు నూతలపాటి చిన్న, చిన్నిపోతుల శ్రీనివాస్, దేగల ప్రభాకర్ జనసేన నాయకులు నేరెళ్ల సురేష్, వడ్రణం మార్కండేయులు, కన్నా రజిని దీక్షలకు సంఘీభావం తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ

విశాలాంధ్ర - గుంటూరు: బేగుసురాయిలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహా సభలు జయప్రదం చేయాలని ఆదివారం గుంటూ రు నగరంలో మల్లయ్య లింగం భవన్ నందు జాతీయ మహాసభల వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికా రంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు పెద్దపీట వేస్తానని ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నమ్మబలికి అధికారం లోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న 18 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. దేశంలో జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకొని వచ్చి విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నా రని మండిపడ్డారు. తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వస్తే విద్యార్థులకు పెద్దపీట వేస్తానని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చినాక విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చడానికి కుట్ర పన్నా రని తెలిపారు.. వైద్య విద్యార్థులను విద్యకు దూరం చేసే పద్ధతుల్లో జీవో నెంబర్ 107, 108 తీసుకొని వచ్చి సెల్ఫ్ ఫైనాన్స్ ఎన్నారై కోటాలో విద్యార్థులను చేర్చుకొని రాష్ట్ర ప్రభుత్వానికి 165 కోట్లు లాభం చేకూర్చే విధంగా జీవోలను తీసుకొని వచ్చి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులను పూర్తిగా అన్యాయం చేస్తున్నా రని మండిపడ్డారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథ కాన్ని అమలు చేసి జూనియర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న బోధన, బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాల యంలో ఖాళీగా ఉన్న 5045 ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాల న్నారు. ఉన్నత చదువులు చదవడానికి విద్యార్థులను దూరం చేసే పద్ధతుల్లో తీసుకు వచ్చిన జీఓ నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన చర్చించి భవిష్యత్తు కార్యచరణ శ్రీకారం చుడతామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఏశ్వంత్, సాయి, అమరనాథ్, బన్నీ పాల్గొన్నారు.

మోదీ, జగన్‌లను సాగనంపాలి: మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు: టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆదివారం డ్రగ్లస్ స్కూల్ వద్ద చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి నజీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన దీక్ష కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని సాగనంపాలని అన్నారు. ఈ విషయంపై గత నెల 17 ఉక్కు నగరం విశాఖపట్నం నుంచి బస్సు యాత్ర నిర్వహించి 26 జిల్లాల్లో సభలు, సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచడం జరిగిందన్నారు. ముగింపు సభ తిరుపతిలో జరుగగా జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతియ కార్యదర్శి %ణతీ ఎ% నారాయణ ,రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ మోడీ, జగన్ పాలన నుంచి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారని అన్నారు. దానిలో భాగంగా సమస్య ఉత్పన్నమైన అన్ని సందర్భాలలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండించడమే కాకుండా ఆయన అరెస్టును నిరసిస్తూ అన్ని పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు ఒక్కటే కాకుండా ఏ సమస్య మీద ఉద్యమం చేస్తామన్న అరెస్టు చేయడం జైలు నింపడం ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందని అన్నారు. ఈ నెల 15న అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారం కోసం విజయవాడలో ధర్నా నిర్వహిస్తామని అనగానే అగ్రిగోల్డ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ను అక్రమ అరెస్టు చేసి నిర్బంధం చేశారని గుర్తుచేశారు. అయినప్పటికీ కార్యక్రమం నిర్వహించిన ఘనత అగ్రిగోల్డ్ బాధితులకు కష్టమర్లకు ఉందని అన్నారు. అలాగే రేపు మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్య పై ధర్నా అనగానే ఈ రోజునే అరెస్టులు ప్రారంభించారని అన్నారు. ఇది ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. అరెస్టులు, నిర్బంధాల నుండి ఈ రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కమిటీ సభ్యులు రావుల అంజిబాబు ,యశ్వంత్, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, ,ఏ ఐ వై ఎఫ్ నగర అధ్యక్షులు చినబోతుల శ్రీనివాసరావు , సీపీఐ 54వ డివిజన్ సహాయ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వరరావు, వేముల రాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి నిమజ్జనం

విశాలాంధ్ర - మంగళగిరి: గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి సంద ర్భంగా మంగళగిరి బ్యాంకు కాలనీలో ఏర్పాటు చేసిన చవితి గణనాథుని ముందుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య గణనాధుని దర్శించుకుని టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి లడ్డూ బహిరంగ వేలం పాట జరిగింది. మంగళగిరి నగరానికి చెందిన బంగారం బట్టికొట్టు వ్యాపారి, స్వామివారి లడ్డును 7000 వేల రూపాయలకు పాట పాడి లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం లడ్డుతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఉత్సవ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.పట్టణంలో ఉత్సవ ఊరేగింపు మేల తాళాలు, కనక తప్పెట్లు, బాణాసంచా కాల్పులు, మధ్య ఉత్సాహంగా సాగింది. యువకులు జై గణేష్ మహారాజ్ అంటూ కేరింతల కొడుతూ ఆనందోత్సవాలతో ఊరేగిం పులో పాల్గొన్నారు. పట్టణ వీధుల్లో మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని టెంకాయలు కొట్టి, నీరువారపోసి కర్పూర నీరాజ నాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల నరసింహారావు దంపతులు, కాకర్ల సుబ్బారావు దంపతులు, వెంకటేశ్వర్లు, కొండలు దంపతులు, తాడిబోయిన వెంకట్రావు, నాగమణి,పండు, సాంబశివరావు, రమణమ్మ, బుర్లశ్రీనివాసరావు,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'క్రీస్తు చరిత్ర'పై విశ్లేషణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వారోత్సవాలలో భాగంగా స్థానిక నగరంపాలెం మూడు బొమ్మల సెంటర్ లో ఉన్న తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు జాషువాచే రచించబడి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందిన 'క్రీస్తు చరిత్ర' పై విశ్లేషణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్, కార్డ్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం. స్వర్ణలతలు ముఖ్య అతిథులుగా పాల్గొని 'క్రీస్తు చరిత్ర' కావ్యంపై వ్యాఖ్యానం, తులనాత్మక విశ్లేషణ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ డీఐజీ (స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్) చావ బాలస్వామి అధ్యక్షత వహించారు. క్రీస్తు చరిత్ర కావ్యంలోని పద్యాలను చంద్రపాల్, బాబురావులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి చైర్మన్ పినపాటి నానారావు, చర్చి ఫాదర్ గాబ్రియేల్, హైకోర్టు న్యాయవాది గద్దం ఎలీషా, జాషువా కళాపేతం కార్యదర్శి నూతక్కి సతీష్, వైస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి అత్తోట జోసఫ్, కుమార్, జాషువా అభిమానులు, మాదిగ జన సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కత్తెర సురేష్‌కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఫిరంగిపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ నెల 27వ తేదిన జరుగనున్న సురేష్‌కుమార్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని స్థానిక బాలయేసు కథెడ్రల్‌దేవాలయంలో డా.రెవ.ఫాదర్ పామిశెట్టి బాలస్వామి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నిర్మల హృదయ అనాధాశ్రమంలో వైసీపీ మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ జన్మదిన వేడుకలో సురేష్‌కుమార్ కేక్ కట్ చేసి అందికి పంపిణీ చేశారు. అనంతరం వైకాపా నాయకులు సురేష్‌కుమార్‌కు పూల మాలలతో చాలువాలతో కప్పి ఘనంగా సత్కరించి సురేష్‌కుమార్ నాయకత్వం వర్ధిల్లాని నినాదాలు చేస్తూ ఆనందోత్సా హాలను పంచుకున్నారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు వైస్ ఎంపిపి గమ్మడి చంద్రం, మార్పుల శివరామిరెడ్డి, సయ్యద్ హబీబుల్లా, రోశయ్య, పెరికల జేమ్స్, కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు మేడా బాబు, దాసరి మెల్కియా, దాసరి సురేష్‌బాబు, స్వర్ణ చిన్నప్ప, రాము, సోషల్ మీడియా కన్వీనర్ బోళ్ళ వెంకట శివనాగరాజు, కాకి రామారావు, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

న్యాయవాదులే న్యాయరక్షకులు

విశాలాంధ్ర పొన్నూరు : న్యాయాన్ని గెలుపుకు తీసుకురావడంలో న్యాయవాది పాత్ర ఎంతో ఉందని,న్యాయ రక్షకులు న్యాయవాదులనీ పొన్నూరు శాసన సభ్యులు కిలారి వేంకట రోశయ్య అన్నారు. ఆదివారం పొన్నూరులో ప్రముఖ హై కోర్టు న్యాయవాది బండారు రాధిక (రూహి) కు చెందిన నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయం వైపు నిలబడి న్యాయాన్ని గెలుపుకు తీసుకురావడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, జిల్లా రైతు అభివృద్ధి కమిటీ సభ్యులు బొద్దులూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వర స్వామి ఆలయ కార్యక్రమాలకు అడ్డుపడుతున్న మేయర్, కార్పొరేటర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వినాయక చవితి సంధర్భంగా స్థానిక శ్రీనివాసరావుపేటలో ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద గత 50 సంవత్సరాల నుంచి సుమారు 10వేల మంది భక్తులకు అన్నదానం చేయడం జరుగుతుందని, కానీ ఈ సంవత్సరం మేయర్ కావటి మనోహర్ నాయుడు, కార్పొరేటర్ నిమ్మకాయల వెంకటరమణలు విఘ్నేశ్వర స్వామి ఆలయ కార్యకలాపాల విషయంలో సృష్టిస్తున్న అడ్డంకుల వలన ఈ సంవత్సరం అన్నదాన కార్యక్రమం చేపట్టలేకపోయామని ఆలయ ధర్మకర్త చల్లా సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం శ్రీనివాసరావుపేట మొదటి లైన్ లో చల్లా సాంబశివరావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేస్తానని మేయర్ కావటి మనోహర్ నాయుడు తన మనిషిని నా వద్దకు పంపించాలని, అయితే గత 50 సంవత్సరాలుగా ఈ ఆలయానికి సంబంధించిన కార్యకలాపాలలోనూ ఏ ఒక్క రాజకీయ పార్టీలను గానీ... నాయకులను గానీ ఆహ్వానించలేదన్నారు. ఈ నేపథ్యంలోనే కొత్త సాంప్రదాయానికి తెర తీయలేమని తాము భావించి ఒప్పుకోలేదని అన్నారు. గత 50 సంవత్సరాలుగా ఆలయం వద్ద ఏ విధంగా అన్నదాన కార్యక్రమం చేయబడుతున్నామో... అదేవిధంగా చేపట్టాలన్న ఉద్దేశంతో మేయర్ మాటను త్రోసిపుచ్చామని అన్నారు. దీంతో మేయర్ కావటి మనోహర్ నాయుడు, కార్పొరేటర్ నిమ్మకాయల వెంకటనారాయణలు ఆలయానికి ఎదురుగా ఉన్న మా కాంప్లెక్స్ సంబంధించి నోటీసులు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. విఘ్నేశ్వర స్వామి ఆలయ కార్యకలాపాలకు సంబంధించి మేయర్ కు ప్రాముఖ్యత ఇవ్వనందునే మాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయ కార్యకలాపాలకు సంబంధించి ఎటువంటి ఆటంకాలు కలిగించవద్దని మేయర్ మనోహర్ నాయుడు కు విజ్ఞప్తి చేశారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

గుణ సంపన్నుడు 'కన్నా మాస్టర్'

విశాలాంధ్ర - గుంటూరు: విద్యార్థి దశ నుంచే సమాజంలోని పేద, బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యాభి వృద్ధి కోసం మనస్సులో పునాదులు వేసుకొని, ఉన్నత ఉద్యోగాన్ని కాలదన్ని నాలుగున్నర దశాబ్దాలుగా గుంటూరు నగరంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కన్నా మాస్టారును విద్యా, గుణ సంపన్నుడిగా కీర్తించవచ్చునని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ పి రాజశేఖర్ పేర్కొన్నారు. ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులుగా నియమితులైన కన్నా మాస్టర్‌ను శాసన మండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు నేతృత్వంలో నగరంలోని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయ సంఘాలు, జన విజ్ఞాన వేదిక, తదితర సంస్థలు స్థానిక గీతా రెసిడెన్సి సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఈ ఏడాది అనేక జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నట్లు చెప్పారు. ఐదు దశాబ్దాల విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ఎందరో లబ్ధ ప్రతిష్టులైన వైస్ ఛాన్సలర్ల పాలకమండలి సభ్యులలో కన్నా మాస్టారు వంటి విద్యావంతులు ఉండటం వల్లనే సాధ్యమైందని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కన్నా మాస్టర్‌లోని నిజాయితీ, విద్యా ర్థుల పట్ల అంకితభావం, రాజకీయాలకతీతంగా మసులుకొనే స్నేహ స్వభావం తమలాంటి వారికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా కన్నా మాస్టారు, రాజేశ్వరి దేవి దంపతులను ఘనంగా పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఏఎన్యూ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ సిద్దయ్య, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ వసంతరావు, డాక్టర్ కె చంద్రశేఖర రావు, కాటూరి వెంకటేశ్వరరావు, మల్లికా ర్జునరావు, అపుస్మ, అప్స, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

రెల్లి కుల సేవా సంఘం జిల్లా కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర -గుంటూరు వైద్యం : స్థానిక కొండా వెంకటప్పయ్య కాలనీ మెయిన్ రోడ్ లో ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సేవా సంఘం గుంటూరు జిల్లా కార్యాలయాన్ని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శిరంశెట్టి పూర్ణచంద్రరావు, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ యలమంచిలి సామ్రాజ్యం ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెల్లి కులస్తులు తరతరాలుగా ఆర్థిక సామాజిక రాజకీయ అసమానతలకు గురై ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెల్లి కులస్తుల సంక్షేమం, అభివృద్ధి నిమిత్తం త్వరలో రాష్ట్రస్థాయి పర్యటనలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇంచుమించు అన్ని కులాల అభివృద్ధి, సంక్షేమం గురించి తెలుసుకొని వారి బాగోగుల కోసం తోడ్పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మా కులస్తుల అభివృద్ధికి తగిన ప్రణాళికలు రచించి తమను ఆదుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సేవా సంఘం జనరల్ సెక్రెటరీ బంగారు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు చెన్నా వెంకటరావు, రాష్ట్ర నాయకులు బంగారు నాగేంద్రబాబు, వడ్డాది ప్రకాష్, అంజిబాబు, శ్రీనివాసరావు, రేపల్లె సింహాచలం, రాజు తదితరులు ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

ప్రజారోగ్య సమస్యలు తెలుసుకోవాలి

విశాలాంధ్ర - తెనాలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మేడికొండ జశ్వంత్ రావు అన్నారు. పట్టణంలోని అన్ని సచివాలయ పరిధిలోని ఏఎన్ఎంలు , ఆషా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి హిమోగ్లోబిన్, బిపి, షుగర్ టెస్టులను నిర్వహించి ఆన్లైన్లో నమోదు చేస్తూ, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలను గుర్తించి వారిని కూడా ఆన్లైన్లో నమోదు చేసి ఐదవ తేదీ నుండి జరగబోవు నిర్దేశించినప్రత్యేక వైద్య శిబిరంల వద్దకు తీసుకుని వచ్చి స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. చిన్న రావూరు తోట,నందులపేట, ముత్తింశెట్టిపాలెం సచివాలయంలయందు ఏఎన్ఎంలుఅంకమ్మ, కొండమ్మ,లక్ష్మీ ప్రసన్న,ఆషా కార్యకర్తలు కుమారి,రాణి, అరుణకుమారి, వాలంటీర్లు సత్తాజ్ బేగం,అరుణ శ్రీ, పౌల్, పాల్గొన్నారు.ఈకార్యక్రమాన్ని యుఎల్ బిఆరోగ్యవిస్తర ణాధికారిఅందెబాలచంద్రమౌళి, శానిటరీఇన్స్పెక్టర్ దావులూరు శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

మంచి పుస్తకాలు లైబ్రరీలకు అందించాలి

విశాలాంధ్ర - గుంటూరు : సమాజం పట్ల నిబద్ధత కలి గిన వ్యక్తులు, సామాజిక బాధ్యతను తలకెత్తుకున్న రచయి తలు రాసే పుస్తకాలను గ్రంథాలయాల్లో వుంచితే అవి చదువుకున్న పాఠకులు కూడా గొప్ప వ్యక్తులుగా రూపొందుతారు కాబట్టి, కవులు, రచయితలు మంచి పుస్తకాలను లైబ్రరీలకు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మంది రంలో నవ్యాంధ్ర రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ- బాపు రమణ బాలు కళాపీఠం నిర్వహించిన కవి మిత్రుల సంగమం - కవి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కవులు, రచయితల్నే కాదు విద్యార్థుల్ని, వారి తల్లిదండ్రుల్ని కూడా గ్రంథాలయానికి రప్పించేందుకు గ్రంథాలయ వ్యవస్థలో కొత్త కొత్త ప్రణాళికలతో ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోట లీలాకృష్ణ రచించిన 'బ్రతుకు బాణీలు' నానీల పుస్తకాన్ని ఓయస్ డి టు చీఫ్ విప్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, సుప్రసిద్ధ రచయిత డా.ఎం.ప్రభా కర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ- ఆధునిక సాహిత్యంలో గొప్ప ప్రక్రియగా పేరొందిన 'నానీ'లవెంట పడుతున్న 'గోపీ'లోలుర లిస్టులో లీలాకృష్ణ చేరిపోయార న్నారు. సభకు అధ్యక్షత వహించిన బాపు రమణ బాలు కళాపీఠం వ్యవస్థాపకులు డా.రమణ యశస్వి మాట్లా డుతూ తొలి పుస్తకంగా నానీలను ప్రచురించిన లీలా కృష్ణను అభినందించారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ మాట్లాడుతూ కొత్త కవుల్ని ప్రోత్సహించి, సమాజంలో వారికొక ఉన్నత స్థానాన్ని కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ప్రతీ నెలా కవిమిత్రుల సంగమం-కవిసమ్మేళనం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'బ్రతుకు బాణీలు' నానీల పుస్తకాన్ని కవి, రచయిత లయన్ కాకరపర్తి సుబ్రహ్మణ్యం సమీక్షించారు. అనంతరం సయ్యద్ జానీబాషా నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆళ్ళ నాగేశ్వరరావు, కారంచేటి విజయ్ కుమార్, విష్ణుమొలకల భీమేశ్వరప్రసాద్, డా.బలరామ్ పెరుగుపల్లి, పింగళి భాగ్యలక్ష్మి, చల్లా సత్యవతి, సొపాటి ప్రభాకర్, గడల శివప్రసాద్, వెదుళ్ళపల్లి సాంబశివరావు, మెరుమూరి శేషాచారి, నెమ్మాని సీతారామమూర్తి, మండే సుబ్రహ్మణ్యం, షేక్ రహీం సాహెబ్, ఆక్సి పాల్గొని తమ కవితల్ని వినిపించారు. కనగాల జయకుమార్ రాసిన కవితకు ఉత్తమ బహుమతి ప్రకటించి, నగదు బహుమతితో నిర్వాహకులు సత్కరించారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఆయుర్వేద మందులు పంపిణీ

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని ములకలూరు గ్రామంలో సర్పంచ్ కంచర్ల బాబు ఆధ్వర్యంలో ఆయుష్ వైద్యాధికారి ఆర్ శ్రీనివాస్ ఆదివారం ఆయుష్మాన్ భవ కార్యక్రమం మెగా మేళ నిర్వహించి సుమారు 72 మందికి బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపైన అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. అనంతరం యోగా టీచర్ వెంకటచారి యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య, హెల్త్ విజిటర్ శాంతకుమారి, ఎంపీహెచ్ఏ జైనుల్లా, సి హెచ్ ఓ పటాన్ బాబు సుభాని, ఏఎన్ఎం మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎంఏ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చిలకలూరిపేట నూతన కమిటీ ఎంపిక స్థానిక కందిమళ్ల ఆసుపత్రిలో జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా డా. లావు అరుణ, డా.వై. మధులతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలుగా డా.వెల్లటూరి రాణి, కోశాధికారిగా కొల్లా ప్రశాంని ఎన్నుకున్నారు. ఐ ఎం.ఏ. రాష్ట్ర నాయకులు డా. ముప్పాళ్ల హనుమంతరావు అధ్యక్షత వహించి నూతన కమిటీని ఎంపిక చేశారు. పూర్వపు అధ్యక్ష కార్యదర్శులు డా.కొల్లా అమర్, డా.కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరి నూతన కమిటీకి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డా.కొల్లా రాజమోహన్ రావుతో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఈ యాదాది మృతి చెందిన డా. పావులూరి శివరామయ్య, డా.గడగొట్టు వెంకట సుబ్బయ్య ల కుటుంబ సభ్యులకు ఐ ఎమ్.ఏ. నిబంధనల ప్రకారం ఇచ్చే బెనిఫిట్స్ చెక్కు రూపంలో అందజేశారు.

అమ్మవారి సేవలో నాగేశ్వరరావు

విశాలాంధ్ర-దుర్గి: ఎన్.జి.ఓ.పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ పీ.వి.ఎస్ నాగేశ్వరరావు ఆదివారం నిదానంపాడులో వేంచేసియున్న శ్రీలక్ష్మీ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయ అర్చకస్వాములు విజయకుమార్(ఢిల్లీ అయ్యగారు)ప్రత్యేక పూజలు చేసి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం పూలమాలతో ఆయనను సన్మానించారు.తొలత ఆయన మర్యాద పూర్వకంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి, మాచర్ల యన్.జి.ఓ.అసోసియేషన్ అధ్యక్షులు శ్రీగిరిరాజు నరసింహాబాబును కలిశారు.

పాఠశాలకు ప్రహరీ నిర్మించండి

విశాలాంధ్ర-అచ్చంపేట: మండల పరిధిలోని చిగురుపాడు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరారు. ప్రధాన రోడ్డు కి పక్కనే ప్రాథమిక పాఠశాల ఉండడంతో నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉంటుందని తల్లిదండ్రులు తెలిపారు. తమ పిల్లలు ఆటలు ఆడుకుంటూ ఆదమరసి రోడ్డు పైకి వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. నాడు నేడు కింద ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని కోరారు.

కాపు జేఏసీ యువజన కన్వీనర్‌గా లక్ష్మి నారాయణ

విశాలాంధ్ర-రాజుపాలెం : సత్తెనపల్లి నియోజకవర్గ కాపు జేఏసీ యువజన కన్వీనర్ గా. రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామానికి చెందిన తోట లక్ష్మి నారాయణ నియమించినట్లు కాపు ఎ రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు రాష్ట్ర యువజన మహిళా అధ్యక్షురాలు దీపిక ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు అందుకున్న తోట లక్ష్మీ నారాయణ జేఏసీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కాపుల అభివృద్ధికి కృషిచేస్తానని ఈసందర్భంగా తోట లక్ష్మీ నారాయణ మీడియా మిత్రులకు తెలిపారు.

ఘనంగా వినాయక పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ ఏ.బి.యం కాంపౌండ్ లో వినాయక ఉత్సవాలలో భాగంగా ఆదివారం మహిళలు బాలబాలికలు ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద గత వారం రోజులు గా నిర్వహిస్తున్న 7 రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అనంతరం విగ్రహ నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వట్టికుంట నరేష్ ప్రజ్ఞ నాగమణి రవిచంద్ర ప్రభావతి శిరీష సాదినేని మల్లేశ్వరి సాదినేని అరుణ భీమినేని అంజమ్మ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ రైటింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వినుకొండ: ఆగ్రా కు చెందిన స్వస్తిక్ హ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్మెంట్ రీసెర్చ్ సెంటర్ వారు గత ఆగష్టు నెలలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ హ్యాండ్ రైటింగ్ పోటీలు నేషనల్ పెన్ మాన్ ఛాంపియన్షిప్ 2023 లో వినుకొండ కు చెందిన అక్కా, చెల్లెళ్లు బేతంచర్ల జ్యోతి స్వరూప, బేతంచర్ల ఉషా కిరణ్మయి లు తమ అద్భుతమైన చేతిరాత తో "ప్రింట్ హ్యాండ్ రైటింగ్ " విభాగము నందు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భముగా వారికి శిక్షణ ఇచ్చిన ప్రముఖ చేతిరాత నిపుణుడు సోమేపల్లి వెంకట సీతారామయ్య మాట్లాడు తూ తన దగ్గర శిక్షణ పొందిన విద్యార్థులు ప్రతి సంవత్సరము వివిధ చేతిరాత పోటీలలో గెలుపొంది బహుమతుల ను గెలుచుకోవటం తనకు ఆనందాన్ని కలిగిస్తున్నదని తన అభిప్రాయాన్ని తెలియజేసారు. విద్యార్థినీ విద్యార్థులు మంచి చేతిరాత ను నేర్చుకొంటే పరీక్షల తో అత్యధిక మార్కులను సులువుగా తెచ్చుకోవచ్చునని, మంచి చేతిరాత తో మంచి వ్యక్తిత్వము వచ్చునని, అందమైన చేతిరాత అందరి మనస్సులను గెలుస్తుందని చేతి రాత యొక్క ప్రాధాన్యతను తెలియచేసారు. ఈ సందర్భముగా జరిగిన అభినందన కార్యక్రమము లో గ్రోమింగ్ కిడ్స్ కిండర్ గార్టెన్ స్కూల్ డైరెక్టర్ చేకూరి ఏడుకొండలు, ఇతర ఉపాధ్యాయులు, విజేతల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి : కెఎల్ రావు కాలనీలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ఆదివారం గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు,టీడీపీ నేతలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,టీడీపీ నాయకులు ఇట్టా పెంచలయ్య,ఇట్టా భాస్కర్,గొర్ల వేణుగోపాల్ రెడ్డి,జి.నాగేశ్వరరావు,షేక్ బాజీ,గణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు కె.బచ్చయ్య,టి.వెంకట్రావు, ఎస్.కృష్ణ,టి.బాజీ,కె.పవన్ పాల్గొన్నారు.

మహిళా బిల్లు ఆమోదం హర్షణీయం: జనసేన

విశాలాంధ్ర- సత్తెనపల్లి : దశాబ్దాలుగా పార్లమెంటులో కునారిల్లుతున్న మహిళా బిల్లు ఎట్టకేలకు ఆమోదం పొందడం హర్షదాయకమని జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజని అన్నారు. ఆదివారం సత్తెనపల్లి నియోజకవర్గంలోని బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు అధ్యక్షతన ధూళిపాళ్ల లో జరిగిన మహిళా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభలో పాల్గొన్న మరో అతిథి క్రిష్ణా-పెన్నా మహిళా రీజనల్ కో-ఆర్డినేటర్ పార్వతీనాయుడు మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచాలన్న లక్ష్యంతో, మహిళా సాధికారతకు పట్టం కట్టాలన్న తలంపుతో ఎందరో చేసిన పోరాటాలు ఈనాటికి ఫలప్రదమవ్వడం సంతోషదాయకం. మరో అతిథి పాకనాటి రమాదేవి మాట్లాడుతూ ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని, ప్రాధాన్యతను పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రస్తుత నాయకుల కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత నిచ్చి మహిళా బిల్లు మూల లక్ష్యాన్ని దెబ్బదీయకుండా, రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న మహిళల్ని ప్రోత్సహించడంతో పాటు, రాజకీయా ల్లోకి రావడానికి మహిళలు ఆసక్తి చూపేలా అన్ని రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బిల్లు ఆమోదం పొందడానికి కృషి చేసి, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇక సభలో పాల్గొన్న జనసేన వీరమహిళలు తమ సత్తాని చాటి, నారీ శక్తిని ఉపయోగించి వైసిపి రాక్షస పాలనను

అంతమొందించి ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామన్నారు. జనసేన ప్రభుత్వం ఏర్పాటు అయ్యేవరకు విశ్రమించమని సదస్సు ప్రతిన బూనింది. మహిళా బిల్లు సందర్భంగా మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేనపార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, జిల్లా పార్టీ కార్యదర్శి నిశ్శంకర్రావ్ శ్రీనివాసరావు, సం యుక్త కార్యదర్శి అంపిరాయని కళ్యాణ రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు, తోట నర్సయ్య, తాడువాయి లక్ష్మి, నాదెండ్ల నాగేశ్వరరావు, కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన మహిళల్ని సత్కరించార్ను.

చంద్రబాబు విడుదల అయ్యేవరకూ పోరాటం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో వినుకొండ పట్టణంలోని అరుణ హాలు వద్దగల ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో ఆదివారం నియోజకవర్గంలోని ఎస్టీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 12 రోజుకు చేరుకున్నాయి. రిలే దీక్షలు ప్రారంభించిన జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం పదవి ఒక పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని విమర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు బనాయించి మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమ న్నారు. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో సైతం ఐటీ ఉద్యోగులు స్వచ్ఛందంగా బయటకు వచ్చి బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆందోళన కార్యక్రమా లు చేపడుతున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ పథ కంలో ఎటువంటి అవినీతి జరగలేదని నిరూపించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, వైసిపి మంత్రులు ఎమ్మెల్యేలు అందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి కక్ష సాధిస్తూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించి జైల్లో పెట్టినప్పటికీ చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ స్వచ్ఛందంగా బయటకు వచ్చి నిరసన తెలియజేస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. బాబు పై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేసి జేనుండి విడుదల చేసేవరకు పోరాటం సాగుతూనే ఉంటుందని గ్రహణం వీడిని చంద్రుడిలా చంద్రబాబు నాయుడు అన్ని కేసు నుండి బయటకు వస్తారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్టీలకు సబ్సిడీ లోన్లు కార్పొరేషన్ లోన్లు పంపిణీ చేయడం జరిగిందని, వందల కోట్ల నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఎస్టీలకు అందజేయాల్సిన నిధులను పక్కదారి మళ్ళించారని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడికి ఒక్క ఇల్లు కూడా కట్టించి ఇవ్వలేదని ఈ సందర్భంగా తెలియజేశారు. బొల్లాపల్లి మండల పార్టీ అధ్యక్షులు జరపల్ గోవిందు నాయక్,మెరజితు హనుమా నాయక్,వకుడావట్ కోటా నాయక్,భూక్యా హనుమా నాయక్,వాడితే బాలు నాయక్,గుండె నాయక్,మంత్రి నాయక్(సర్పంచ్) వంకుడావట్ మంగా భాయ్,సక్రు నాయక్,దేశావత్ గోపా నాయక్,పెమ్మసాని నాగేశ్వర రావు,తిప్పిసెట్టీ వెంకటేశ్వర్లు, బాల కృష్ణ నాయక్,గోపి నాయక్,అశోక్ నాయక్ పాల్గొన్నారు.

డెత్ బెనిఫిట్స్ వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోండి: ఎంఈయూ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏపీ ఎంఈయూ) ప్రాంగ ణంలో పి.తిరుపాలు 46వ వర్ధంతి కార్యక్రమం ఏపీ ఎంఈయూ రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్య ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని తిరుపాలుకు నివాళులర్పించారు. అనంతరం ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి మాట్లాడుతూ ఏపీ మెడికల్ ఎంప్లాయి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శిగా పని చేసిన పి.తిరుపాలు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం అహర్నిశలు పని చేశారని కొనియాడారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని...ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్స్, అటెండెంట్..థియేటర్ అసిస్టెంట్లు..ఎఫ్ఎన్ఓ..ఎంఎన్ఓ తదితర ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే ఫిల్ చేయాలని కోట మాల్యాద్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్‌కు విజ్ఞప్తిచేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్స్ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా సర్వీస్‌లో ఉండగా చనిపోయిన వారికి రావాల్సిన డెత్ బెనిఫిట్స్‌ను తక్షణమే ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం.హనుమంతరావు, ఏపీ ఎంఈయూ జీజీహెచ్ బ్రాంచ్ అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, ఏపీ ఎంఈయూ బ్రాంచ్ కోశాధికారి కె.వెంకట కృష్ణ, వి.నాగరాజు, బి.కుమార్ రాజా, సీహెచ్.కృష్ణ, బీజే బాలాజీ తదితరులు ఉన్నారు.

అమ్మవారికి జీవీ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: చంద్రబాబు నాయుడు మీద పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కావాలని త్రిపురాంతకం లోని బాలత్రిపుర సుందరి అమ్మవారి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు మరియు నాయకులు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడిగా బాబు బయటకు వస్తారు..

విశాలాంధ్ర - నరసరావుపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జిల్లాలో 'బాబుతో నేను ' అనే నినాదంతో రిలే నిరాహార దీక్ష 12 రోజైన ఆదివారం కొనసాగాయి. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు పలు రూపాల్లో నిరసన తెలిపారు. సైకో పోవాలి...సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దుండి రాకేష్ దీక్షా శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు శిబిరంలో మాట్లాడుతూ,సైకో మనస్తత్వం ఉన్న సీఎం జగన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసం చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించారని ఆరోపించారు.తెలుగుదేశం పార్టీకి,చంద్రబాబుకు సభలకు భారీగా వస్తున్న ప్రజలను చేసి జగన్ రెడ్డికి,మంత్రులకు మతిభ్రమించి ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని అన్నారు. స్కిల్ డెవలప్మెంటు కేసు కోర్టులో న్యాయ సమీక్షకు నిలబడదని, చంద్రబాబు ముచ్చలేని మనిషిగా బయటకు వస్తారని చెప్పారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు చిత్తుగా ఓడించి టీడీపీకె పట్టం కడతారని,చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా స్పష్టం చేశారు. అనంతరం సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.టీడీపీ నాయకులు కడియాల వెంకటేశ్వరరావు,గోనుగుంట్ల కోటేశ్వరరావు,నల్లపాటి రాము,చోట శ్రీనివాస్ రావు,పూదోట సునీల్ హాజరై సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,కడియాల లలిత్ సాగర్,కడియాల రమేష్ బాబు,కొల్లి బ్రహ్మయ్య,పులిమి వెంకట రామిరెడ్డి,వాసిరెడ్డి రవి,గట్టుపల్లి సత్యనారాయణ,కొత్తూరి సుబ్బారాయుడు,వనమా శివ,అత్తులూరి సుబ్బు,పల్లవరపు ప్రసాద్,మాజేటి పుల్లారావు,గుర్రం సుబ్రహ్మణ్యం, కొత్తమసు మెహర్,నాగవరపు ప్రసాద్,రామకృష్ణ,కొట్ట కిరణ్,కుమ్మేత కోటిరెడ్డి,కనుమూరి లక్ష్మి,మానుకొండ జాహ్నవి,రామారావు,అబ్బూరి శ్రీనివాసరావు, మీరవాలి, రసూల్,మబు, రఫీ,తల్లూరి సత్యనారాయణ,అత్తులూరి సాంబశివరావు,పువ్వాడ నాగేశ్వరావు,దేసు శ్రీనివాసరావు,దూళిపల్ల వెంకటేశ్వర్లు,కాకుమాను వెంకట్రావు,కోడూరి రాము,కోట సుబ్రహ్మణ్యం,కోట ప్రభాకర్,స్వామి సత్యం,కందికట్ల రంగనాయకులు,వాలివేటి కృష్ణ,తల్లం కన్నా,సత్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

తీర్థయాత్రికులకు శుభవార్త

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గ పరిసరప్రాంత ప్రయాణికులకు మరియు తీర్థయాత్రికులకు శుభవార్త..... సెప్టెంబర్ 29వ తేదీ న అనగా మహాపౌర్ణమి శుక్రవారము సుప్రసిద్ధ అరుణాచలం స్వామి వారి దర్శనం మరియు గిరిప్రదక్షిణం చేసుకొను మహా అవకాశం కొరకు మన వినుకొండ డిపో నుండి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేశారు.సెప్టెంబర్ 27వ తేది సాయంత్రం 9గం లకు బయల్దేరి 28వ తేది ఉదయం శ్రీకాళహస్తి మధ్యాహ్నం 12గంటలకు కాణిపాకం వినాయక దర్శనం, సాయంత్రం 6గంటలకు శ్రీపురం గోల్డెన్ టెంపుల్ మరియు సెప్టెంబర్ 29వ తేది ఉదయం5గంటలకు అరుణాచలం దర్శనం కొరకు చేరుకొని... తిరిగి సెప్టెంబర్ 30వ తేది ఉదయం 4గంటలకు వినుకొండ చేరుకొనును.. కావున భక్తులు తీర్థయాత్ర అభిలాషకులు ఈ అవకాశాన్ని సదివినియోగించు కోన మని, టిక్కెట్ ధర ఒక్కొక్కరికి 2550/-రూ గా నిర్ణయించినామని, ముందస్తుగా రిజర్వేషన్ సదుపాయం కలదని డిపో మేనేజర్ బి. కోటేశ్వరరావు నాయక్ తెలిపారు. వివరముల కొరకు 7382825431,7382898320 నెంబర్ల లో సంప్రదించవలెను అని తెలియచేయుచున్నాము.

అభివృద్ధి చరిత్రను రాజకీయ కుట్రలతో చెరపలేరు

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఆధారాలు లేని కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి నిజాయితీ గల నాయకులకు ఏం సందేశం ఇస్తున్నారో సీఎం జగన్ సమాధానం చెప్పాలని పెదకూరపాడు టిడిపి నాయకులు వట్టికుంట శేషగిరిరావు మండిపడ్డారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల అభివృద్ధితో ముడిపడిన చంద్రబాబు చరిత్రను రాజకీయ కుట్రలతో చేరపలేరని అన్నారు. హత్యలు చేసిన వారిని వదిలేసి తెలుగు రాష్ట్రాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసిన అభివృద్ధి కారకుడిని జైలో పెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని అన్నారు. బాధ్యతగా వ్యవహారాలసిన రాజ్యాంగం సంస్థలను బానిసలుగా మార్చి నీరు కారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా క్షేమం గాలికి వదిలేసి నియంతలా ప్రవర్తిస్తున్న జగన్ రాబోయే ఎన్నికల్లో ఘోర ప్రభావం తప్పదన్నారు. బాబు బయటకు రావడం ప్రజల మద్దతుతో మళ్ళీ రాష్ట్ర పగ్గాలు చేపట్టి అభివృద్ధి పథంలో నడపడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు చంద్రబాబు ఏ తప్పు చేయకపోయినా రాజకీయ కక్షతో అక్రమంగా అరెస్టు చేశారని దేశమంతా కూడా కోడై కూస్తుందని అన్నారు. అధికారం ఉంది కదా ఏ తప్పుడు కేసులైన పెట్టొచ్చని ఎంతటి స్థాయి వారినైనా జైల్లో పెట్టొచ్చని జగన్ భావిస్తున్నాడని అన్నారు. రాజకీయ పగ ప్రతికారాలకు ప్రభుత్వ వ్యవస్థల్ని ఎంత దారుణంగా దుర్వినియోగం చేయొచ్చని దానికి జగన్ దేశంలోనే ఉదాహరణంగా నిలిచారని అన్నారు. ఈ దుర్మార్గపు చర్యలకు దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారని వైకాపా ప్రజా ప్రతినిధులంతా తాము ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులం అని మరిచిపోయి జగన్ కళ్ళల్లో ఆనందం కోసం తేదాపా సభ్యులను పౌరుష, పదజాలంతో దూషిస్తున్నారని అన్నారు.ఆరోజు లండన్ లో ఉండి చంద్రబాబు పై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయించారు, ఈరోజేమో తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని తేదాపా సభ్యులపై దౌర్జన్యం దాడులు చేయాలని ఉసిగొలిపి పంపించారని అన్నారు.సియం జగన్ పోలీసులను ప్రైవేట్ సైన్యంలో మార్చుకున్నారని ఇదేమని ప్రశ్నించడానికి కూడా అవకాశం లేకుండా పోలీసులను ప్రైవేట్ సైన్యం మాదిరిగా ప్రజలపైకి ఉసిగొల్పుతున్నారని నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఎక్కడా చూసిన కూల్చివేతలు అరెస్టులు నిర్బంధాలు దాడులు హత్యలు తప్ప ఈ ప్రభుత్వం చేస్తుంది ఏమిటి అని ప్రశ్నించారు?. చంద్రబాబు ఎటువంటి తప్పు చేయలేదని, వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా అరెస్టు చేసి జైల్లో పెట్టాలని కుట్ర అని ఆరోపించారు. 2018-2020 సంవత్సరంలో వైసిపి ప్రభుత్వం లో ఉన్న కేసును ఇప్పటివరకు ఎందుకు చార్జ్ షీట్ వేయలేదని ప్రశ్నించారు.

పదకొండు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షలు

విశాలాంధ్ర - మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు పదకొండవ రోజుకు చేరుకున్నాయి. మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టీడీపీ నాయకులు చేపట్టిన సామూహిక రిలే నిరహారదీక్షలు కొనసాగుతున్నాయి. "బాబుతో -నేను" పేరుతో నియోజవర్గ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మైనారిటీలు దీక్షలో కూర్చున్నారు. చంద్రబాబు నాయుడుకు అనుకూలంగా, జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సాయంత్రం గుంటూరు ఈస్ట్ ఇన్‌చార్జ్, జాతీయ అధికార ప్రతినిధి ఎండీ నజీర్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు ఇన్‌చార్జ్, జాతీయ అధికార ప్రతినిధి ఎండీ నజీర్ మాట్లాడుతూ తన పైశాచిక ఆనందం కోసమే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అక్రమంగా అరెస్టు చేయించారని విమర్శించారు. యువత ఐటీ ఉద్యోగాలు పొంది విదేశాల్లో ఆర్థికంగా సంపన్నులు కావటానికి కారణం చంద్రబాబు అన్నారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా చేసి ఎంతో మందికి దేశ, విదేశాల్లో ఉద్యోగాలు కల్పించిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అన్నారు. గుంటూరు పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ గని జగన్ ప్రభుత్వంలో ముస్లీం మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగందని విమర్శించారు. రాష్ట్రంలో ముస్లింలపై దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని కపట ప్రేమ చూపిస్తున్నారు. ముస్లిం మైనార్టీలకు న్యాయం జరంగాలంటే అందరు ఐక్యంగా ఉండి చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిని చేయవలిసి అవసరం ఉందన్నారు. రిలే నిరహారదీక్షలో కూర్చున్న వారిలో మంగళగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఇబ్రహీం, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మంగళగిరి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభాని, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి నిజాముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

గణపతి పూజల్లో మంత్రి అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జరుగుతున్న వేడుకలలో జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు పట్టణంలోని పలు వార్డులలో నాయకుల ద్వారా ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా రానున్న ఏడాది అంతా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఆయన సందర్శించారు. రుద్రవరం గ్రామంలో స్థానికులు ఏర్పాటు చేసిన మండపంలో ఆయన విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేదీప్యమానంగా అలంకరించిన మండపాలలో భక్తుల నుంచి విశేష పూజలు అందుకున్న విఘ్ననాయకుని ప్రతిమలు అట్టహాసంగా నిమజ్జనానికి ఊరేగింపుగా తరలి వెళ్లాయి. సాంస్కృతి కార్యక్రమాలు, ఉన్నదానాలతో నిర్వాహకులు అంగరంగ వైభవంగా గణనాథుని వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ,నియోజకవర్గస్థాయి ,ప్రజాప్రతినిధులు నాయకులు ,వైఎస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా చవితి మహోత్సవాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వినాయక మండపాల్లో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను బక్తులు నిర్వహించారు. మండలంలోని వేల్పూరు గ్రామంలోని ఓబూరి వీరరాఘవయ్య కళామందిర్ సెంటరు వినాయక విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. విగ్రహాన్ని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ వితరణ చేయగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళ వేదపండితులు మారుతీశర్మ ఆధ్వర్యంలో దంపతులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించుతున్నారు. శనివారం మండలంలోని బొందిలిపాలెం గ్రామ శ్రీ అదవి పేరంటాలమ్మ కోలాట బజనా బృందంచే కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కోలాట బజన బృంద సభ్యులకు ఎంపిపి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమాలలో బాగంగా ప్రతిరోజు పూజాకార్యక్రమాలు నిర్వహించి మహిళా భక్తులకు బహుమతులను అందజేస్తున్నారు, అలాగే 10వరోజు భారీ అన్నదానం, 11వ రోజు విగ్రహం నిమజ్జనం కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర - సత్తెనపల్లి రూరల్ : పేద ప్రజల సంక్షేమానికి, ఆనారోగ్యాలతో ఆర్థికంగా చితికిపోయిన వారికి భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధీ ఆర్థిక భరోసా కల్పిస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో 5 మంది లబ్దిదారులకు రూ 8 లక్షల 45 వేల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరి సంక్షేమం కోసం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ సాయం అందుతుందన్నారు. విద్యా ,వైద్య, వ్యవసాయ రంగాల్లో ఈ ప్రభుత్వం ఆచరణాత్మక, సంస్కరణతో కూడిన పాలనను అందిస్తోందన్నారు.విలేజ్ క్లినిక్ , కుటుంబ వైద్యుని విధానంతో ఇంటికి వైద్యులు వెళ్లి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ విధానం ద్వారా దీర్ఘకాలిక, సాయంక్రమిక వ్యాధుల నుంచి విముక్తి లభించే అవకాశం ఉందన్నారు. పేద ప్రజలకు ,దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు .

నిమజ్జనం ఉత్సవాల్లో అంబటి

విశాలాంధ్ర - సత్తెనపల్లి: సత్తెనపల్లి పట్టణంలోని 16, 17, 18 వార్డుల్లో జరుగుతున్న వినాయక నిమజ్జన ఉత్సవాల్లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుని మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు మండపాలను భారీగా అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో అంబటి పాల్గొన్నారు. ఆయనతోపాటు నియోజకవర్గ ,వార్డు, నాయకులు, ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: వినాయక చవితి పండుగ సందర్భంగా వినుకొండ పట్టణంలో పలు చోట్ల ఏర్పాటు చేసినటువంటి వినాయక విగ్రహాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు వారితో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమజ్జన కార్యక్రమంలో కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి పట్టణంలోని 20వ వార్డులో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి నిమజ్జనం కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డులోని పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

ఇరాన్ అరబిక్ మండి హోటల్ ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణంలోని కారంపూడి రోడ్ నందు నూతనంగా నిర్మించిన ఇరాన్ అరభిక్ మండి హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు వారితో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా కాపు దళం

%విశాలాంధ్ర - మంగళగిరి: మంగళగిరి మండలం నవులూరు గ్రామంలోని ఎమ్మెస్సెస్ కాలనీలో వైసీపీ నాయకుల అక్రమ మట్టి తవ్వకాలు వల్ల చెరువులో పడి మృతి చెందిన బాలుడి మృతిదేహాన్ని మంగళగిరి నియోజకవర్గ "కాపుదళం" నాయకులు ఆదివారం సందర్శించి తల్లితండ్రులను ఓదార్చారు. ఈ సందర్భంగా కాపుదళం నాయకులు బాలుడి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతి చెందిన పుప్పాల గిరిధర్ కుటుంబానికి కాపుదళం అండగా ఉంటుందని తెలిపారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, అమరావతి జేఏసీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, కాపుదళం నాయకులు విన్నకోట శ్రీనివాసరావు, గోవాడ రవి, రంగిశెట్టి నరేంద్ర పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా దీక్షలు

విశాలాంధ్ర-పర్చూరు: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఆదివారం పార్టీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. దీక్షకు పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు దుండి రాకేష్ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ రాజకీయ దురుద్దేశంలో జరిగిందని తెలిపారు. దీక్షలో చీరాల ఇన్‌చార్జి ఎంఎం కొండయ్య, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యాక్షులు మామిడిపాక హరిప్రసాద్, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు కొండ్రగుంట శ్రీహరిబాబు, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీరాం వెంకటసుబ్బారావు, మండల అధ్యక్షులు పొద వీరయ్య, నాయుడు హనుమంతురావు, నాయకులు కారుమంచి కృష్ణ, రావిపాటి సీతయ్య, కొండ్రగంటి శివనాగేశ్వరరావు, దండా రామాంజనేయులు, షేక్ గౌస్, షేక్ హుస్సేన్, గోరంట్ల రమాదేవి, మానం హరిబాబు, కొల్లా శివరామ్ ప్రసాద్, హైటెక్ సుభాని, అంజిబాబు, అల్లం శ్రీను, ఎడ్లపల్లి సురేష్, రాము, శివ, ఆంజనేయులు ఉన్నారు.

నిమజ్జనానికి తరలివెళ్లిన గణనాథులు

విశాలాంధ్ర-పర్చూరు: వినాయక నిమజ్జనానికి ఆదివారం భారీగా చీరాల వాడరేవుకు తరలివెళ్లారు. మండలంలోని గ్రామాలలోని వారు విగ్రహాలతో, డప్పు వాయిద్యాలతో, బాణాసంచా మోతలతో తరలి వెళ్లారు. పర్చూరులోని లక్ష్మీపురం, అద్దంకిమాన్యం, నెహ్రూనగర్, తూర్పు బజారు, దేవాలయం బజారులలో ఏర్పాటు చేసిన మండపాలలోని వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. భక్తులు అధికంగా పాల్గొన్నారు. పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా తరలివెళ్లారు.

వైభవంగా గణేష్ నిమజ్జనోత్సవం

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలో గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం మండలంలోని నక్కబొక్కలపాడు, గుంటుపల్లి, ముక్తేశ్వరం, వైదన, కొప్పెరపాడు తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలు గత 7 రోజుల నుండి విశేష పూజలందుకున్న గణనాథులు సర్వాంగ సుందరంగా అలంకరించుకుని నిమజ్జనానికి తరలి వెళ్లారు. నిమజ్జోత్సవం సందర్భంగా గణనాధుని విగ్రహాలను ప్రత్యేకంగా పూలతో అలంకరించడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ అలంకరణ ప్రజలను విశేషంగా ఆకర్షించింది. నక్కబొక్కలపాడుగ్రామంలో హనుమాన్ సాయి ధ్యాన మందిరం వద్ద 12 అడుగుల గణేష్ విగ్రహం ఊరేగింపు సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనరు. అనంతరం నక్కబొక్కలపాడు ఊర్ల చెరువులో గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. గణేష్ విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా పరివేక్షించారు.

ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండలంలోని పూనూరు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం పూనూరుకు చెందిన రాటకొండ సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల ప్రమాదంలో గాయపడిన చింతల వాసు, బత్తుల సాంబశివరావులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈరపనేని వాసు, బోయపాటి సాంబశివరావు, కృష్ణవేణి, అనిల్, రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడిలోకి గణపయ్యలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : గత ఏడు రోజులుగా వివిధ రూపాల్లో మండపాల్లో కొలువు తీరిన గణపయ్యలు భక్తుల కొలుపుల మధ్య గంగమ్మ ఒడిలోకి చేరడానికి సముద్ర జలాలలోకి నిమజ్జనం అయ్యారు. ఈ నెల 18వ తేదీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ రూపాల్లో అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో ప్రతిష్టించిన స్వామివార్లు భక్తి శ్రద్ధలతో భక్తులు ఆచరించిన పూజలు అందుకున్నారు. చాలా మండపాల వద్ద భక్తులకు అన్న ప్రసాద వితరణ కావించారు. భక్తుల ఆనందోత్సాహాల మధ్య వివిధ రకాల వినాయకులు కడలి చెంతకు కదిలారు. ప్రజలకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రమాదం జరిగితే తక్షణమే స్పందించడానికి అన్ని రకాల రక్షణ పరికరాలతో మెరైన్, పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉండి సముద్ర తీరాల్లో అటు ఇటూ తిరుగుతూ కాపలా కాశారు.

వైభవంగా లక్ష్మీ గణపతి యాగం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యనమల గ్రామంలో సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం నందు లక్ష్మీ గణపతి యాగాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త నిమ్మరాజు శేషు కుమార్ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. 120 మంది దంపతులు యాగంలో పాల్గొన్నారు. యాగానికి దేవస్థానం అర్చక స్వామి టీవీ మురళీకృష్ణ ప్రసాద్, కార్యక్రమానికి యనమదల చింతపల్లిపాడు గ్రామాల నుండి భక్తులు కార్యక్రమంలో పీటలపై కూర్చొని దంపత సమేతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గోవింద నామ ప్రచార సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సునీత మధుసూదన్ విజయవాడ వారు స్వామి వారికి ఎంతో ప్రీతికరమైన తులసి గజమాలను విజయవాడ నుండి తీసుకువచ్చి స్వామివారికి అలంకరించారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు తిలకించారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు సర్వంసిద్ధం

- రాష్ట్ర వ్యాప్తంగా రానున్న వ్యవసాయ కార్మికులు
- ఏర్పాట్లు చేసిన సంఘ రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు జలి విల్సన్, అవుల శేఖర్

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ రాష్ట్ర మహాసభలు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. సంఘ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్‌ల పర్యవేక్షణలో నాయకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని చీలురోడ్డు సెంటర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి పాత బస్టాండ్ మీదగా అంబేద్కర్ విగ్రహం నుంచి రథంబజార్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న పింగళి వెంకయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులు పాల్గొని ప్రసంగించనున్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, బీకేఎంయూ జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్‌సింగ్ గోరియా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పలువురు పాల్గొని ప్రసంగిచనున్నారు. కార్మికులు కర్షకులు, శ్రామికులు పాల్గొనే ఈ కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని సంఘ నాయకులు కోరారు.

వందేభారత్ రైలుకు బాపట్లలో ఘన స్వాగతం

విశాలాంధ్ర - బాపట్ల : వందేభారత్ రైలుకు బాపట్లలో ఘన స్వాగతం లభించింది. విజయవాడ నుంచి చెన్నై వరకు నూతనంగా ఏర్పాటు చేసిన వందే భారత్ రైలుకు బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, బాపట్ల శాసనసభ్యులు,మాజీ ఉప సభాపతి కోన రఘుపతి జెండా ఊపి ప్రారంభించారు. బాపట్ల నుంచి చీరాల వరకు రైలులో ప్రయాణించారు. దేశంలో నూతనంగా ఏర్పాటుచేసిన వందే భారత్ తొమ్మిది రైళ్లను భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ఆదివారం ఢిల్లీ నుంచి ప్రారంభించగా ప్రజలంతా వీక్షించేందుకు బాపట్ల రైల్వేస్టేషన్లో ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ప్రజలు అధిక స్థాయిలో స్టేషన్‌కు చేరుకుని జాతీయ జెండాలు చేతబూని,పుష్పాలు చల్లుతూ రైలుకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక రైళ్లను నూతనంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక సభ నిర్వహించారు. దేశం, రాష్ట్రం గర్వించదగిన స్థాయిలో అత్యంత వేగంగా ప్రయాణించే వందే భారత్ రైళ్లను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగాం సురేష్ అన్నారు. సాంకేతిక రంగంలోనూ భారత్ అభివృద్ధి చెందుతోందన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన రైలుకు స్వాగతం పలకడానికి బాపట్లలో నిలుపుదల చేయడం సంతోషదాయకమన్నారు. జిల్లాలోని ప్రయాణికుల సౌలభ్యం కొరకు బాపట్ల,చీరాల రైల్వే స్టేషన్లలో వందే భారత్ రైలు స్టాపింగ్ కొరకు ఢిల్లీకి వెళ్లి పార్లమెంటులో చర్చిస్తామన్నారు. బాపట్ల, చీరాల, వేమూరు రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే స్టేషన్లలోని సమస్యలపై ఢిల్లీకి ఫిర్యాదు చేయగానే తక్షణమే స్పందించి పరిష్కరించారన్నారు. బాపట్లలో మూడు ఫ్లాట్ ఫామ్‌లు ఉండగా, ఇప్పుడు అయిదు ఫ్లాట్ ఫామ్‌లు నిర్మిస్తున్నారని వివరించారు. బాపట్ల జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి నా వంతుగా కృషి చేస్తానన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బాపట్ల శాసనసభ్యులు,మాజీ ఉప సభాపతి కోన రఘుపతి వందే భారత్ నూతన రైళ్ల ఏర్పాటుతో రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. రైల్వే వ్యవస్థ మరింత అభివృద్ధిలోకి వస్తుందన్నారు. ప్రజలకు సులభతరమైన రవాణా ఏర్పడుతుందన్నారు. రహదారులపై ప్రయాణాలు తగ్గడంతో ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లలో వందే భారత్ రైలు స్టాపింగ్ చేస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని వివరించారు. బాపట్లలోని వైమానిక దళానికి తగినట్టుగా రైల్వే స్టేషన్‌లో 5 ఫ్లాట్ ఫామ్‌లను నిర్మించడం,అభివృద్ధి చేయడం సంతోషదాయకమన్నారు. రైల్వే అండర్ పాస్ మార్గం నిర్మాణానికి డిసెంబర్ నెలలో అధికారికంగా మంజూరు లభిస్తుందన్నారు. బాపట్ల రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయన్నారు. రైల్వే స్టేషన్‌కు కేవలం ఒక కిలోమీటర్ పరిధిలోనే రూ. 10 కోట్ల నిధులతో వైద్య కళాశాల నిర్మాణం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. రైల్వే వ్యవస్థ సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు. ఎన్నో ఆవిష్కరణలకు వందే భారత్ రైలు ఓ తార్కాణం అన్నారు. ఇంజినీర్ల కృషితోనే అత్యంత వేగంగా ప్రయాణించే రైలును రూపొందించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మేనేజర్ కె.మీనా,చీఫ్ టికెట్ ఇన్స్పెక్టర్ టి.గీత,డివిజనల్ సిగ్నల్ టెలికాం ఇంజనీర్ ఎం.గాయత్రి,చెస్ బుకింగ్ ఇన్చార్జ్ డి.ఏడుకొండలు, అధికారులు, పుర ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ జిల్లా అధ్యక్షునిగా మేధ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సమాజ్‌వాది పార్టీ జిల్లా అధ్యక్షులుగా మేదా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. బాపట్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సమాజ్‌వాది పార్టీ అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేదా శ్రీనివాసరావు పేరును ఖరారు చేశారు. ఈ కార్యకరమంలొ సోషలిస్ట్ ఫారం అధ్యక్షులు మధు బోట్ట యాదవ్,సమాజ్‌వాది పార్టీ ఏపి అధ్యక్షులు జరుపుతున్న రాష్ట్ర పర్యటనలో భాగంగా సమాజ్‌వాది పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధు బొట్ట యాదవ్ మాట్లాడుతూ సమాజ్ వాది పార్టీ ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో ధన ప్రవాహం లేకుండా ఎన్నికలు జరిగేటట్లు ఉండాలని రామ్ మనోహర్ లోహియా సిద్ధాంతం ప్రకారం బహుజన వర్గాల వలన వచ్చిన ఆదాయము తిరిగి వారికే చెందాలని తద్వారా బహుజన వర్గాలు ఆర్థిక పరీ పుష్టి జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు పాశం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న సమస్యలను విపులీకరిస్తూ సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి ఉపాధి అవకాశాలు మెరుగుపడేటట్లు చేయాలని చెబుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో వంద మంది కార్యవర్గ సభ్యులు ఉండేటట్లు చేస్తూ వారికి తగిన శిక్షణ ఇప్పించి ప్రజా సమస్యలపై పోరాట పటిమను అలవరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర నాయకులు ఎనుముల భాస్కర్ గౌడ్,నాగరాజు గొర్ల శ్రీనివాస్ యాదవ్, సయ్యద్ బాబు, పూర్ణచంద్రరావు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య ,బాపట్ల జిల్లా సమాజ్ వాది పార్టీ అభిమానులు సానుభూతిపరులు గండికోట వెంకటరావు వడ్లమూడి భాస్కరరావు దర్శి భాస్కరరావు,బోయిన శ్రీనివాసరావు పమిడి వెంకట శ్రీనివాసరావు ,ఆవుల వెంకటేశ్వర్లు ,మోర్ల చిన్న వెంకటేశ్వర రావు, తోట సతీష్ ,లక్ష్మీనారాయణ, ఆవుల మహేష్ ఎర్రాకుల వాసు ,చీమకుర్తి కృష్ణ చైతన్య, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు ,ప్రముఖ న్యాయవాదులు లంబు సాంబయ్య ,నటరాజన్ అంజుమన్ కమిటీ సెక్రటరీ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

భగలాముఖి అమ్మవారి చీరల వేలం పాట

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న భగలాముఖి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ఉదయం భక్తులు సమర్పించిన చీరలను ఎండోమెంట్ బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ వి.శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో రూ.74950 రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి జీ.నరసింహమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు చైర్మన్ మోదుగుల ప్రభాకర్ రెడ్డి, మెంబర్లు బుద్దా వెంకటలక్ష్మి, పెనుగొండ బాలకృష్ణమూర్తి, దేవస్థానం పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

విశాలాంధ్ర - రేపల్లె : అధికార పార్టీ అక్రమ అరెస్టులకు టీడీపీ శ్రేణులు భయపడేది లేదని టీడీపీ మహిళా విభాగం నాయకులు గౌరీ రామకుమారి అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే దీక్షలు 11వ రోజుకు చేరాయి. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ఆదేశాల మేరకు టీడీపీ మహిళా విభాగం సభ్యులు ఆదివారం దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలకు పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘాల సభ్యులు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార అక్రమ కేసులు,అణిచివేతలు, నిర్బంధాలు,అలజడులు సృష్టించిన టీడీపీ శ్రేణులు భయపడకుండా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారన్నారు. బాబు అరెస్టు నేపథ్యంలో దేశ, విదేశాల నుండి చంద్రబాబుకు అనూహ్య రీతిలో ప్రజలు మద్దత్తు తెలుపుతున్నారని చెప్పారు. బాబు చేసిన అభివృద్దే అందుకు నిదర్శనం అన్నారు. టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుదన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ నియంతృత్వ పాలనకు ప్రజలు చమగీతం పాడతారని హెచ్చరించారు. దీక్షలో పాల్గొన్న టీడీపీ లీగల్ సెల్ నాయకులు వై.ధర్మ తేజ, వెనిగళ్ళ సుబ్రమణ్యం, నాగమల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

తీరంలో మునిగిపోతున్న ఐదుగురిని కాపాడిన పోలీసులు

- హర్షం వ్యక్తం చేసిన యాత్రికులు
- అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : యాత్రికుల రక్షణ కొరకు సూర్యలంక సముద్ర తీరంలో పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఆదివారం బాపట్ల సూర్యలంక సముద్ర తీరంలో 5 గురు యాత్రికులు సముద్రంలో మునిగిపోతుండగా ఆ ప్రదేశంలో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేయడానికి జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా ఎక్కువ సంఖ్యలో భక్తులు సముద్ర తీర ప్రాంతాలకు వస్తూ ఉండడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్,మెరైన్ అధికారులు సంయుక్తంగా సముద్ర తీరం వెంబడ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బాపట్ల రూరల్ సిఐ వేణుగోపాల్ రెడ్డి, సూర్యలంక మెరైన్ సిఐ సుబ్బారావులు సంయుక్తంగా సూర్యలంక సముద్రతీరం వెంబడ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం యనమదల గ్రామంకు చెందిన సుమారు 20మంది సూర్యలంక సముద్రతీరంలో వినాయకుని నిమజ్జనం చేసిన అనంతరం స్నానం ఆచరిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి చింతలపాటి శర్మ, ఊటుకూరి గణేష్,ఊటుకూరి కోటేశ్వరరావు,మేడ నాగమల్లేశ్వరరావు,కుక్క కృష్ణ సముద్రంలోకి కొట్టుకుపోతూ ఆహాకారాలు చేస్తుండడంతో అక్కడే విధుల్లో ఉన్న ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది గజ ఈతగాళ్ళు వెంటనే స్పందించి హుటాహుటిన సముద్రంలోకి దూకి ప్రాణాలను రక్షించి వడ్డుకు చేర్చి ప్రథమ చికిత్స అందజేసి వారితో పాటు వచ్చిన వారి గ్రామస్తులకు అప్పగించారు. తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా శరవేగంగా స్పందించి సముద్రంలోకి దూకి ఆపదలో ఉన్న 5 గురు యాత్రికుల ప్రాణాలను రక్షించిన సూర్యలంక అవుట్ పోస్టులో విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుల్ ఏమ్.పోతురాజు,కానిస్టేబుల్ పి.వెంకట్రావు, గజగతగాళ్లు కొక్కిలిగడ్డ సుబ్బారావు,కొక్కిలిగడ్డ మస్తాన్,కొక్కిలిగడ్డ అజయ్,కొక్కిలిగడ్డ నాగేశ్వరరావులను జిల్లా ఎస్పీ అభినందించారు. సూర్యలంక సముద్రతీరానికి వచ్చే యాత్రికులకు రక్షణ కొరకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం వినాయకుని నిమర్జనాలు ఎక్కువగా జరుగుతుంటాయని జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు సూర్యలంక సముద్ర తీరానికి విచ్చే వినాయక నిమజ్జనం కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా ఎక్కువ సంఖ్యలో పోలీస్ సిబ్బంది గజ ఈతగాళ్లను సూర్యలంక సముద్ర తీర వెంబడ నియమించడం జరిగిందన్నారు. భక్తులయాత్రికుల రక్షణ కొరకు పలు సూచనలు, నిబంధనలు చెయ్యడం జరిగిందన్నారు. తప్పనిసరిగా యాత్రికులు పాటించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. పోలీసులు శరవేగంగా స్పందించి మహిళల ప్రాణాలను కాపాడిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

చంద్రబాబు అరెస్టును ప్రజలు వ్యతిరేకిస్తున్నారు

విశాలాంధ్ర - వేమూరు : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్,టిడిపి నాయకులు జొన్నగడ్డ విజయబాబు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ పార్టీ చేపట్టిన నిరసనలు 12వ రోజుకు చేరాయి. ఆదివారం దీక్షా శిబిరంలో,మైనార్టీ నాయకులు రిలే దిక్షలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ముమ్మినేని వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన దీక్షలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ కూలిపోయిందని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అరాచకాలు, వేధింపులు జరుగుతున్నాయన్నారు .ఇటువంటి పాలన అంతమొందించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని గుర్తుచేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా వేమురు కొల్లూరు మండల పార్టీ అధ్యక్షులు దండే సుబ్బారావు,మైనేని మురలీకృష్ణ ,షేక్ హనీఫ్, సిరాజుద్దీన్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మన్నె పసి,వేల్పుల జయప్రకాష్, దాది లక్ష్మణరావు,నాగిరెడ్డి, కోగంటి శ్రీనివాసరావు,ఎలవర్తి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - చీరాల : అగ్రవర్ణ ప్రభుత్వాలు రాష్ట్ర స్థాయి పదవుల్లోనూ, నామినేటెడ్ పదవులు సృష్టించి అగ్రవర్ణాలకు బానిసలుగా పడుండే చెంచాలను తమ పార్టీలో చేర్చుకొని దేశంలో 98శాతం ఉన్న బీసీ,ఎంబిసి,ఓబీసీలను మోసం చేస్తున్నారని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి అన్నారు. ఆదివారం చీరాల అంబేద్కర్ భవన్‌లో రాజ్యాధికారంలో బీసీల పాత్ర అనే అంశంపై డాక్టర్.హైమా సుబ్బారావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు బీసీల కుల గణన,బీసీలకు రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న బడ్జెట్లు,రాజకీయ రిజర్వేషన్లు వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు,శీలం వెంకటేశ్వర్లు,జెడ్పిటీసీ ఆకురాతి పద్మినిదేవి,పూసులూరి సత్యన్నారాయణ,బక్క జయరామిరెడ్డి,శీను,షేక్ షరీఫ్,లక్ష్మీప్రసాద్,రామారావు,యానదిరావు,కుంచాల పుల్లయ్య,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బాబు వెంటే మేమంతా..

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల తెదేపా నూతన కార్యాలయంలో బాబుతో మేము నిరసన దీక్షను చీరాల నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. 12వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. బాబుకు మద్దతుగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఆధారాలు లేకుండా తమ అధినేతను అరెస్టు చేశారున్నారు. ప్రజా సమస్యలపై పోరాడే తమ అధినేత చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి రిమాండులో ఉంచారన్నారు. తమ నాయకుడి విడుదల కోసం ఈ రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాలు,ఇతర దేశాలలోని తెలుగు ప్రజలు ఆందోళనలు చేస్తున్నారన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలో పిల్లి మాణిక్యాలరావు,నాతాని ఉమామహేశ్వరరావు,ఎం.గౌరీ అమర్నాథ్,షేక్ యాసిన్, గుద్దంటి చంద్రమౌళి నాసిక వీరభద్రయ్య ,బొగ్గుల పార్థసారథి, గజవల్లి శ్రీనివాసరావు, గంజి పురుషోత్తం, చింతా రామకృష్ణారావు, గుత్తి వీరప్రసాద్, దేటా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో వాసవి క్లబ్

విశాలాంధ్ర - చీరాల : సామాజిక సేవలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గవర్నర్ పూటుకురు ఉమా అన్నపూర్ణ అన్నారు. స్థానిక కన్వెన్షన్‌లో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ చక్కా సుబ్బారావు ఇందుమతి జోన్ సోషల్ 2023 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో ఈపురుపాలెం సంస్థలోని సభ్యులు రోజుకు 200 మందికి పైగా ఆహారాన్ని అందించినట్లు తెలిపారు. సామాజిక సేవలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలలో ప్రతిభ చూపిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చక్కా సుబ్బారావు, ప్రిసైడింగ్ ఆఫీసర్ ఇందుమతి, ముప్వల వేంకట రమణారావు, తప్ప పవన్ కుమార్, కృష్ణకాంత్, శ్రీనివాసరావు, మహేశ్వరి దేవి, సుగుణ, కొణిజేటి రఘునాథ్, వాసవి క్లబ్ అన్ని విభాగాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించితేనే మంచి రోజులు

విశాలాంధ్ర - చీరాల : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్ల దేశం అందకారంలో ఉంది అని మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే దేశానికి మంచి రోజులు వస్తాయని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు అనిల్ అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో ప్రజానాట్యమండలి బాపట్ల జిల్లా సమావేశం కోకన్వీనర్ పి.కిరణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజలపైన మోయలేని భారాలు మోపుతూ మతాలు పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. జనాల్ని చీల్చి విభజించు పాలించే పద్ధతి చేస్తుంది కావున బిజెపిని గద్దె నుంచి దింపి ఇంటికి సాగనంపేలా త్వరలో రాష్ట్ర బస్సు యాత్రను నిర్వహించడం జరుగుతుందని దానిని జయప్రదం చేయాలన్నారు. ఈ యాత్ర సందర్భంగా అక్టోబర్ 4 నుండి8 తేదీ వరకు తాడేపల్లి,వడ్డేశ్వరం సుందరయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో శిక్షణ శిబిరం జరుగుతుంది కావున ఈ యాత్రకు కవులు,కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మరుగునపడిన కలలను వెలుగు తీసి మానవత విలువలు కాపాడాలని జానపద కళలను బతికించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టీ.కృష్ణమోహన్ ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బొనిగల సుబ్బారావు జిల్లా నాయకులు నాగరాజు,అయ్యప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.